# వంట గదుల్లేక అవస్థలు

- పాఠశాలల్లో ఆరు బయట వంటలు
- ఇబ్బంది పడుతున్న ఏజెన్సీ నిర్వాహకులు
- పొగతో విద్యార్థులు సతమతం

**కేటీదొడ్డి:** ప్రభుత్వ పాఠశాలల్లో వంట గదుల్లేక మధ్యాహ్న భోజనం తయారీకి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కేటీదొడ్డి మండలంలో 36 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వాటిలో 15 పాఠశాలల్లో వంట గదుల్లేవు. దీంతో ఏజెన్సీ నిర్వాహకులు పాఠశాల ఆవరణలో వంటలు చేస్తున్నారు. సిలిండర్లు లేకపోవడంతో కట్టెలపొయ్యి మీద వంట చేస్తున్నారు. దీని ద్వారా వెలువడే పొగతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో కట్టెలు మండక పోవడం, పొగ ఎక్కువ రావడంతో వంట చేయడం మరీ ఇబ్బందిగా ఉంటోందని ఏజెన్సీ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మండలంలో 36 పాఠశాలలు..**

మండలంలోని మొత్తం 36 ప్రభుత్వ పాఠశాలలున్నాయి వాటిలో 16 పాఠశాలలో వంట గదులున్నాయి. ముసలుదొడ్డి, ఇర్కిచేడు, ఇర్కిచేడుతండా, తోటతండా, వాగుతండాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో వంట గదుల్లేవు. సిద్దన్‌పల్లి తండా, సుల్తాన్‌పురం, శివరంగాపురం, రంగాపురంతండా, రంగాపురం, మైలగడ్డలోని ప్రాథమిక పాఠశాలలు, కొండాపురం, ఇర్కిచేడు, చింతలకుంట, పాతపాలెం, గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వంట గదులు నిర్మించలేదు. కేటీదొడ్డి మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో వంట గది నిర్మాణం పూర్తయినా, సరైనా వసతులు లేక ఆరుబయటే వంట చేస్తున్నారు. కొండాపురంలో వంట గది నిర్మాణం అసంపూర్తిగా ఉంది. ఆరు బయట వంట చేసే సమయంలో గాలికి దుమ్ము, దూళీ వస్తదేమోనని ఆందోళన కలుగుతుందని ఏజెన్సీ మహిళలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని పాఠశాలల్లో వంట గదులను నిర్మించాలని కోరుతున్నారు.



కొండాపురంలో ఆరు బయట వంట చేస్తున్న మహిళలు



కొండాపురంలో అసంపూర్తిగా ఉన్న వంట గది



ఆరు బయట వంట చేస్తున్న వంట ఏజెన్సీలు

### కట్టడానికి ముందుకు రావడం లేదు..



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో పాఠశాలల్లోని వంట గదులు, మరుగుదొడ్లు ప్రహరీలు నిర్మించాల్సి ఉంటుంది. వంట గదుల నిర్మాణానికి ఎంపీడీఓ కార్యాలయంలోని నిధులు సిద్ధంగా ఉన్నాయి. కానీ కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. బిల్లులు ఆలస్యంగా వస్తాయని వారు సందేహిస్తున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లాం, కాంట్రాక్టర్లు ఎవరైనా ముందుకొస్తే వెంటనే పనులను ప్రారంభిస్తాం

– సురేష్, మండల విద్యాధికారి

## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మల్దకల్:** మండలంలోని మల్లెందొడ్డి, మల్దకల్ గ్రామాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్లలో మరమ్మతులు, ఇతర పనుల కారణంగా గురువారం ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు ఆయా విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని గద్వాల ఏడీఈ రమేష్‌బాబు, ఏఈ శివకుమార్‌లు తెలిపారు. ఈ విషయాన్ని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని వారు కోరారు.

### 15న కలెక్టరేట్ ముట్టడి

**గద్వాల అర్బన్:** పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య దోరణి అవలంభిస్తోందని, దీనికి నిరసనగా 15న కలెక్టరేట్‌ను ముట్టడించనున్నట్లు పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇక్బాల్ పాష, జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### పీడీఎస్‌యూ నూతన కార్యవర్గం ఏర్పాటు



**గట్టు:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) గట్టు మండల నూతన కమిటీని బుధవారం మండలకేంద్రంలో ఎన్నుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూత న కమిటీని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హాలీంపాషా ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రామిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా భీమేష్, కార్యదర్శిగా విజేంద్ర, సహాయ కార్యదర్శిగా విశాల్, కోశాధికారిగా సవిత, కమిటీ సభ్యులుగా స్వాతి, నవీన్, రాకేష్, విశాల్, నరేష్, వెంకటేష్, జస్వంత్‌లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా హాలీంపాష మాట్లాడుతూ గట్టు మండలాన్ని ఏజెన్సీ ప్రాంతంగా గుర్తించాలని, మండలంలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఎస్‌ఆర్‌ఏను ప్రకటించాలన్నారు. ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని తెలిపారు. బాలికల కోసం హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని, పెండింగ్ ఉపకార వేతనాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### త్రిఫ్ట్ ఫండ్‌పై ప్రభుత్వం స్పందించాలి

**రాజోళి:** చేనేత కార్మికుల త్రిఫ్ట్ ఫండ్‌పై ప్రభుత్వం స్పందించాలని జెడ్పీకో ఆప్షన్ మాజీ సభ్యుడు నిషాక్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. గత ప్రభుత్వం చేనేత కార్మికులకు ఆర్‌డీ1, ఆర్‌డీ 2ల ద్వారా ఫండ్ జమ చేసే విధానాన్ని తీసుకొచ్చిందని, దీని ద్వారా కార్మికులకు ఎంతో ప్రయోజనం కలిగినట్లు పేర్కొన్నారు. కార్మికులు జమ చేసే విధానాన్ని కొనసాగిస్తున్నారని, కానీ ప్రభుత్వం నుంచి రావాల్సిన జమ నిలిచిపోవడంతో కార్మికుల్లో ఆందోళన నెలకొందని ఆయన తెలిపారు. దీనిపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడంతో కార్మికుల్లో నైరాశ్యం నెలకొందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి త్రిఫ్ట్ ఫండ్‌పై కార్మికులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### అమ్మఆదర్శ పాఠశాల పనుల పరిశీలన

**మానవపాడు:** అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు వేగంగా పూర్తి చేయాలని బుధవారం డీఈ ఆంజనేయులు సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండలంలోని చిన్నపోతులపాడు, గోకులపాడు, ఏ బుర్దిపాడు, మండల కేంద్రంలో అమ్మ ఆదర్శ పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో బాత్‌రూంలు, అదనపు గదుల నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### పంటల నమోదు తప్పనిసరి



**కేటీదొడ్డి:** ప్రతిరైతు తాము పండించే పంటల వివరాలను వ్యవసాయ శాఖలో తప్పని సరిగా నమోదు చేసుకోవాలని ఏఈఓ ప్రీతిసుధ సూచించారు. బుధవారం మండలంలోని కేటీదొడ్డి శివారులో రైతుల పంట పొలాల వద్దకు వెళ్లి వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి రైతు వర్షాకాలంలో సాగుచేసే ప్రతి పంట వివరాలను సర్వే నెంబర్ల వారీగా నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రైతులు తమ పంటల వివరాలను నమోదు చేసినట్లయితే పంట దిగుబడి, విక్రయించే సమయంలో రైతులకు సులభమవుతుందన్నారు. పంటలకు సంబంధించిన సమగ్ర వివరాలు వ్యవసాయశాఖ వద్ద ఉంటాయన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



ధరూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలో మాట్లాడుతున్న డ్యాం అంజి



రాజోళిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

**అలంపూర్ రూరల్:** అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మంజులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్ స్కీంలకు నిధులు పెంచాలన్నారు. ఐసీడీఎస్‌లో పనిచేస్తున్న మహిళా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షురాలు ఏమెలమ్మ, అంగన్‌వాడీ టీచర్లు శాంతమ్మ, నర్మద, భారతి, శివమ్మ, రూప, నాగేశ్వరి, విజయమ్మ, భారతి, ప్రమీలమ్మ ఉన్నారు.

**ధరూరు:** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆశా కార్యకర్తలు, వీఓఏలు పట్టణంలో ర్యాలీగా చేసి తహసీల్దార్ కార్యాలయం చేరుకున్నారు. అనంతరం ఐకేపీ వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాం అంజి మాట్లాడారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ వెంకట్రావుకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహులు, దేవదాసు, తిమ్మప్ప, ప్రవీణ్, మోష, రాము, కుర్వ గోవిందు, కుర్వ నర్సింహులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

**రాజోళి:** కార్మికుల కడుపు కొట్టే విధంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ హరికృష్ణకు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు పాల్గొన్నారు.

**శాంతినగర్:** ఆశా కార్యకర్తల సమస్యలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్ జ్యోషికి అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ నాయకులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**ఎర్రవల్లిచౌరస్తా:** ఇటిక్యాల మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ అజిత్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

### డిగ్రీ కళాశాలను మంజూరు చేయండి



**అయిజ:** బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు అయిజ పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయడం లేదని, పట్టణ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకద్రకు నూతన డిగ్రీ కళాశాల మంజూరు చేశారన్నారు. కొడంగల్ పట్టణానికి మహిళా డిగ్రీ కళాశాలను, మద్దూరు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేశారన్నారు. అలంపూర్ నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు అయిజలో కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వంతో పోరాడడం లేదని విమర్శించారు. ప్రభుత్వం 15 రోజులలోపు అయిజకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను, బాలుర, బాలికల వసతి గృహాలను మంజూరు చేయాలని, లేదంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గోపాల కృష్ణ, నరసింహయ్య శెట్టి, భీమ్‌సేన్‌రావు, వెంకటేష్, భగత్‌రెడ్డి, ప్రదీప్ కుమార్, రఘు, వీరేష్ గౌడ్ పాల్గొన్నారు.

### పర్దీపురంలో పారిశుద్ధ్య పనులు



**అయిజ:** మున్సిపాలిటీ పరిధిలోని పర్దీపురంలో బుధవారం మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. శ్మశాన వాటికకు వెళ్లే దారిలో ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలు నిండిపోవడంతో డోజర్ యంత్రంతో వాటిని తొలగించారు. ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారి పొడువునా, గ్రామంలోని అంతర్గత రోడ్లపై అక్కడక్కడ ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను తొలగించారు. డ్రెయినేజీలో మురుగును తొలగించారు. ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ సిబ్బంది సేకరించే వాహనాల్లో మాత్రమే వేయాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు విజయ్, పవన్, వార్డు ఆఫీసర్లు లైన్‌మెన్లు, బిల్ కలెక్టర్లు, జవాన్లు ఎలక్ట్రీషియన్ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వ, ఆలయ స్థలాలు అన్యాక్రాంతం

**ఆత్మకూర్:** పట్టణంలో లేఅవుట్ల ద్వారా ప్రభుత్వానికి కేటాయించిన 400లకుపైగా 10 శాతం ప్లాట్లు అన్యాక్రాంతమయ్యాయని, దీంతో దళారులు రూ.5 కోట్లకు పైగా అక్రమంగా అర్జించారని టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర గీతకార్మిక డిపార్ట్‌మెంట్ చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ ఆరోపించారు. బుధవారం కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి తహసీల్దార్ రాజు, మున్సిపల్ కమిషనర్ నాగరాజులతో వేర్వేరుగా సమావేశమై అన్యాక్రాంతమైన భూముల విషయంపై ఫిర్యాదు చేసి నెల రోజులు అవుతున్నా బేఖాతర్ చేస్తున్నారని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. వేంకటేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన 44 ఎకరాల్లో నాలుగు ఎకరాలకు పైగా స్థలం కబ్జా అయిందని, ఆలయానికి సంబంధించిన భూమిలో తామే ముళ్లపొదలను తొలగిస్తున్నామన్నారు. వేంకటేశ్వరస్వామి, పరమేశ్వరస్వామి ఆలయాల భూములను పరిరక్షించడంతో పాటు చెరువు శిఖంలో అక్రమంగా నిర్మించిన షాపులను తొలగించాలని కోరారు.

# సామాజిక అంశాలపై అవగాహన




జీ వీరాపురంలో ప్రజలకు అవగాహన కలిపిస్తున్న ఎస్‌ఐ స్వాతి

**ఎర్రవల్లిచౌరస్తా:** ఎర్రవల్లి మండలంలోని బీ వీరాపురంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం ఎస్‌ఐ స్వాతి ఆధ్వర్యంలో సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షీ టీమ్, పోలీస్ కళా బృందం సభ్యులు హాజరై గ్రామ ప్రజలకు సైబర్ నేరాలతో పాటు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, రోడ్డు భద్రతా నిబంధనలు, షీ టీమ్స్, డయల్ 100, పోలీస్ చట్టాలతో పాటు ప్రస్తుతం జరుగుతున్న పోకడలపై పాటలు, మాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎవరికైనా అపరిచిత వ్యక్తుల పట్ల అనుమానం ఉంటే వెంటనే డయల్ 100కి సమాచారం అందించాలన్నారు. ఎలాంటి ఉచితాలకు ఆశపడి అనవసరంగా మోసపోవద్దన్నారు. ఎక్కడైనా మత్తుపదార్థాలు, గుట్కాలు, గంజాయి విక్రయిస్తే సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో షీ టీమ్, కళా బృందం సభ్యులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతరేవుల కృష్ణ

**గద్వాల అర్బన్:** గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతరేవుల కృష్ణ, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికులకు 9నెలలుగా జీతాలు చెల్లించకపోవడం సిగ్గు చేటన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న హైదరాబాద్‌లోని పంచాయతీ రాజ్ కమిషనరేట్ ముట్టడించనున్నట్లు తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గణేష్, అంజి, ప్రేమ్‌రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల రూరల్:** పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం ఏదైన అనారోగ్య సమస్యలు తలెత్తితే పేదలకు వైద్యం చాలా ఖరీదైపోయిందని, అలాంటి వారికి సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గద్వాల పట్టణానికి చెందిన 17మంది లబ్ధిదారులకు రూ.3,69,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో గడ్డం కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, శ్రీనివాసులు, పార్టీ నాయకులు రామయ్యశెట్టి, రిజ్వాన్, వేణుగోపాల్, ధర్మానాయుడు, రామాంజనేయులు, దౌలన్న, గంట రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో మెనూ పాటించాలి



పుల్లూరు గురుకులాలలో భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే విజయుడు

**అలంపూర్/ఉండవెల్లి:** మండలంలోని పుల్లూరులోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాసంస్థలను ఎమ్మె ల్యే విజయుడు బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని ప్రిన్సిపల్ దేవానందంకు సూచించారు. పుల్లూరు గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఏర్పా టు చేస్తున్న భోజనాన్ని, వంట గదిని, పలు రకాల సమస్యలను పరిశీలించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గజేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ**

మండలంలోని మారమునగాల–1, 2, మండల కేంద్రం, తక్కశిల గ్రామాల్లో ఎమ్మెల్యే విజయుడు నేరుగా బాధితుల ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో రూ.85 వేలు, తక్కశిలలో రూ.3 లక్షలు, మారమునగాల–1లో రూ.42 వేల చెక్కులను బాధితులకు అందజేశారు.

**ఆశా కార్యకర్తల వినతి**

మండల కేంద్రంలోని ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి అనంతరం ఎమ్మెల్యే విజయుడుకు వినతిపత్రం అందజేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సలీముద్దీన్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో నాయకులు వెంకటేశ్వర్లు, ఆశాలు, వినతిపత్రం అందజేశారు.

**వీఆర్ఓ, వీఆర్ఏల..**

టీవీఆర్ఓడబ్ల్యూఏ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ పిలుపు మేరకు నియోజకవర్గ వీఆర్ఓల సంఘం నాయకులు ఎమ్మెల్యే విజయుడుకు చల్లా కంఫౌండులో వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తూ 61ఏళ్లు పైబడిన వారికి వారసత్వ ఉద్యోగాలు అందజేసేందుకు జీఓలు జారీ చేసినట్లు తెలిపారు. వెంటనే దానిపై దృష్టి పెట్టాలని వారసత్వ వీఆర్ఏ సంఘం నాయకులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి సమస్యను తెలుపుతామని పేర్కొన్నారు.

# కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని తీర్మానం



చిన్నపోతులపాడులో ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న అధికారులు

**మానవపాడు:** మండలంలోని చిన్నపోతులపాడులో బుధవారం ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి, ప్రత్యేక అధికారి వాహిదా ఖాతున్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులను తొలగించాలని ఒకవర్గం వినతి పత్రం అందించినట్లు తెలిపారు. దీనిపై గ్రామసభ నిర్వహించగా 161మంది హాజరైనట్లు తెలిపారు. వారిలో ఏకగ్రీవంగా ఓటింగ్ నిర్వహించి కార్మికులు విధుల్లోకి తీసుకోవాలని తీర్మానించినట్లు తెలిపారు. సీఐ రత్నం, ఎస్‌ఐ చంద్రకాంత్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు సన్మానం



ఉదండాపురంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల చైర్మన్ నాగేశ్వరమ్మ

**ఎర్రవల్లిచౌరస్తా:** ఇటిక్యాల మండలంలోని ఉదండాపురం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు పాఠశాల చైర్మన్ నాగేశ్వరమ్మ పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ సదుపాయాలను వినియోగించుకొని ఇష్టంతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు ఉన్నారు.

# ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



ఉండవెల్లి మైనార్టీ గురుకులంలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

**ఉండవెల్లి:** మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. బుధవారం మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు నృత్య ప్రదర్శన, స్కిట్లులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి రిజినల్ లెవల్ కోఆర్డినేటర్ ఖాజా బహుద్దీన్, అకాడమిక్ కోఆర్డినేటర్ మహ్మద్ సలీమ్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు మారుమూల గ్రామాల నుంచి వచ్చి పాఠశాలలో ఉండడంతో తల్లిదండ్రుల కలను నిజం చేసి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

**మల్దకల్:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కుర్తిరావల్‌చెర్వు గ్రామంలో స్థానిక విలేకర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీలలో రైతు భరోసా, మహిళలకు ఆర్థిక భరోసా నేటికి ఇవ్వలేదన్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి తన స్వలాభం కోసం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారని వారు ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, పటేల్ జనార్దన్‌రెడ్డి, హనుమంతునాయుడు, కిశోర్, బస్వరాజ్, పల్లయ్య, మోనేష్, మక్బూల్ పాల్గొన్నారు.